RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి27 పేజీలు 04 శుక్రవారం 11 జులై 2025

## మెగా డీఎస్సీ పై లోకేష్ కీలక ప్రకటన



మన సాక్షి గొంతుక డెస్క్ ఆగస్టులోగా మెగా డీఎస్సీ పూర్తి చేస్తామని మంత్రి నారా లోకేశ్ గురువారం వెల్లడించారు. గురు పౌర్ణమి సందర్భంగా అనంతపురం జిల్లా పుట్టపర్తిలో మెగా పేరెంట్ టీచర్స్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారువిద్యార్థులకు కృషి, పట్టుదల ముఖ్యమని, నలుగురు నడిచే దారిలో కాకుండా కొత్త దారిలో నడవడం అలవాటు చేసుకోవాలని అన్నారు. కష్టపడి పని చేయాలనే ఉద్దేశంతో విద్యాశాఖ తీసుకున్నట్లు వెల్లడించారు.



## రూ.5 కే మిల్లెట్ టిఫిన్..

మన సాక్షి గొంతుక డెస్క్ హైదరాబాద్ నగరం ప్రజలకు భారీ శుభవార్త తెలిపింది. రూ. 5 కే మిల్లెట్ టిఫిన్ అందించనుంది. ఇడ్లీ, పూరీ, ఉప్మా ఇలా ఏ టిఫిన్ అయినా రూ. 5 కే నగరవాసులకు అందించేందుకు సిద్ధమైంది.హైదరాబాద్ నగర వ్యాప్తంగా ఇందిరమ్మ క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్నట్లు జీహెచ్ఎంసీ ప్రకటించింది.జీహెచ్ఎంసీ కీలక ప్రకటన చేసింది. హైదరాబాద్ నగర వ్యాప్తంగా ఇందిరమ్మ క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపింది. ఇందిరమ్మ క్యాంటీన్ల కోసం కొత్త కంటైనర్లు ఏర్పాటు చేస్తున్నట్లు జీహెచ్ఎంసీ పేర్కొంది. నగర వ్యాప్తంగా 139 ప్రాంతాల్లో రూ.11.43 కోట్లతో కంటనైనర్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపింది. ఈ క్యాంటీన్లలో లంచ్ తో పాటు త్వరలో రూ.5 కే అల్పాహారం కూడా అందించనుంది.

## బీసీ రిజర్వేషన్లు అమలు చేశాకే స్థానిక ఎన్నికలు

### మంత్రి పొంగులేటి కీలక ప్రకటన

మన సాక్షి గొంతుక డెస్క్బీసీలకు 42 శాతం రిజ్వరేషన్లతోనే స్థానిక సంస్థలకు వెళ్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించిందని..బీసీ రిజర్వేషన్లు అమలు చేశాకే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తామని తేల్చి చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామన్న మాటకు కట్టుబడి ఉన్నామని.. ఇందులో భాగంగానే బీసీ బిల్లు తీసుకొచ్చి అసెంబ్లీలో ఆమోదం తెలిపి కేంద్ర ప్రభుత్వానికి పంపించామని పేర్కొన్నారు. ఆర్డినెన్స్ ద్వారా 2018లో తీసుకొచ్చిన పంచాయతీ రాజ్ చట్టాన్ని సవరించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు.





## సీఎం రేవంత్‌కు కవిత సవాల్

మన సాక్షి గొంతుక డెస్క్ పదే పదే కేసీఆర్ అసెంబ్లీకి రావాలని డిమాండ్ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత సవాల్ విసిరారు. జూలై 10వ తేదీ) కొత్తగూడెంలో తెలంగాణ జాగృతి విస్తృత సమావేశంలో కవిత మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారుపదే పదే కేసీఆర్ అసెంబ్లీకి రావాలనేది డైవర్షన్ పాలిటిక్స్ చేయడంలో భాగంగా చేస్తున్నారు. మహిళలకు నెలకు రూ.2,500 ఎందుకు ఇస్తలేరో చర్చ చేద్దామన్నారు. ఎందుకు తులం బంగారం ఇస్తలేరో, ఎందుకు పింఛన్లు పెంచడం లేదో చర్చిద్దాం. మేం మహిళలం అందరం పోలీస్ కమాండ్ సెంట్రల్‌ఖు వస్తాం. వీటిపై చర్చిద్దాం' అని కవిత సవాల్ చేశారు.

## పవన్ కళ్యాణ్ సవాల్‌ను స్వీకరిస్తున్నా



మన సాక్షి గొంతుక డెస్క్ ప్రధాని పిలుపు మేరకు రాష్ట్రంలో కోటి మొక్కలు నాటాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సవాల్ విసిరారు. ఈ క్రమంలో నాకు అన్నతో సమానమైన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సవాల్‌ను నేను స్వీకరిస్తున్నా. విద్యాశాఖ ద్వారానే కోటి మొక్కలు నాటుతాం అని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. స్కూల్ పిల్లల్తే మొక్కలు నాటుతారని తెలిపారు. అందుకే విద్యార్థులకు గ్రీన్ పాస్‌బుక్ ఇచ్చామని అన్నారు. ప్రతి సంవత్సరం మొక్క పెరిగిందా లేదా? అని విద్యార్థులు పరిశీలిస్తారు. 3 సంవత్సరాలైన తర్వాత హెడ్‌మాస్టర్ ఆ గ్రీన్ బుక్ పై సంతకం చేస్తారు. మొక్కలు పెంచడం ద్వారా విద్యార్థుల్లో బాధ్యత పెరుగుతోందని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

## ఏఐ తో సాధ్యం కాదు..




మన సాక్షి గొంతుక డెస్క్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వేగంగా అభివృద్ధి చెందుతూ, ఉద్యోగాల భవిష్యత్తుపై అనేక ప్రశ్నలు లేవనెత్తుతున్న తరుణంలో, ప్రముఖ సాంకేతిక విజ్ఞాని, మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.వచ్చే 100 ఏళ్లయినా ఏఐ ప్రోగ్రామర్లను పూర్తిగా భర్తీ చేయలేదు" అని బిల్ గేట్స్ స్పష్టం చేశారు.ఏఐ కేవలం కోడింగ్‌కి ఒక 'అసిస్టెంట్' మాత్రమేనని ఆయన అన్నారు.



## నామాపూర్ కన్నా బిడ్డ సిరిసిల్ల ముద్దుబిడ్డ

## కే కే మహేందర్ పుట్టినరోజు

ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి నామపూర్ గ్రామంలో సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు నామాపూర్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపించడం జరిగింది తనంతరం కాంగ్రెస్ పార్టీ నిరుపేదలకు గురించి అందించిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. దాదాపు నామపూర్ గ్రామానికి 8 చెక్కులు సుమారు రెండు లక్షల 15000 రావడం జరిగింది. మహేందర్ అన్న జన్మదిన రోజు ఈ చెక్కులను అందుకోవడం ఆనందం వ్యక్తం చేసిన లబ్ధిదారులు.సీఎం రేవంత్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి మరియు మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి మరియు గ్రామ శాఖ అధ్యక్షులు గన్నే భాను రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపినా లబ్ధిదారులు. ఈ కార్యక్రమంలో నామాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గన్నే భాను రెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెలుమల రాంరెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండం రాజిరెడ్డి ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తాడేపు కొమురయ్య , డికొంద దశరథం, జంగిటి బాలరాజు ,డాకూరి మహేందర్,నవీన్,వంశీ గౌడ్, బండిపెల్లి నవీన్, ఆకాష్ గౌడ్,కొట్టూరి నవీన్,ప్రశాంత్, మారుతి,రాజు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## కేకే మహేందర్ రెడ్డి 62వ జన్మదిన వేడుకలు

ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి గూడెం గ్రామంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి 62వ జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు సడిమెల బాలయ్య, డైరెక్టర్ బొప్ప శంకర్, సీనియర్ నాయకులు చిట్నేని అంజన్ రావు, లింగంపల్లి ఎల్లా గౌడ్, బోప్ప తిరుపతి, విష్ణు, వెంకటరమణ, గిరి రావు, శ్రావణ్ రావు, అల్వాల కిషన్,ప్రసాద్, పరశు రాములు, లక్ష్మణ్, హరీష్ కార్యకర్తలు గ్రామస్తులు అందరు పాల్గొన్నారు



## గురు పౌర్ణమి శుభాకాంక్షలు

ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి

జీవము లేని గ్రంథాలు ఎన్ని ఉన్నా
జీవించి ఉన్న "గురువులే" మిన్న !
"గూగుల్" కన్నా గురువులే మిన్న !!
గురుబ్రహ్మ గురుర్విష్ణు: గురుర్దేవో మహేశ్వరః
గురుః సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః
అజ్ఞానమనే చీకటిని తొలగించి, జ్ఞానమనే వెలుగును పంచే మార్గదర్శకుడు గురువు
రాష్ట్ర ప్రజలందరికీ గురు పౌర్ణమి శుభాకాంక్షలు.

## ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆధ్వర్యంలో



ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ముందు అల్ ఇండియా ట్రైబల్ జేఏసీ ఆధ్వర్యం లో తెలంగాణ మాలిదశ ఉద్యమం లో క్రియాశీలకంగా పాల్గొన్న మాన ప్రియతమా నేత సిరిసిల్ల ముద్దు బిడ్డ కేకే మహేందర్ రెడ్డి అన్న జన్మదిన వేడుకలు ఓయూ ఆర్ట్స్ కాలేజీ వద్ద అంగరంగా వైభవం గా భూక్య భాస్కర్ నాయక్ ఆధ్వర్యమ్ లో నిర్వహించారు భాస్కర్ నాయక్ మాట్లాడుతూ పదివి తో పని లేకుండా సిరిసిల్ల ప్రజల సమస్యలు తన సమాష్యగా భావించి ప్రజల మేలు కోరే గొప్ప నాయకుడు మాన మహేందర్ అన్న అని నాలుగు సార్లు ఓడిపోయిన ప్రజల మధ్యలో ఉండి ప్రజా సేవ కోరే గొప్ప నాయకుడు మహేందర్ రెడ్డికి అని కొనియాడారు భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ మహేందర్ అన్న సేవలను గుర్తించి సముచిత స్థానం ఇవ్వాలని అన్నారుఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆల్ ఇండియా ట్రైబల్ జెఎసి చైర్మన్ రవీందర్ నాయక్ రాష్ట్ర అధ్యక్షులు సురేష్ పాల్గొని వారి సేవలను గుర్తుచేస్తూ రాబోయే రోజుల్లో ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వాలని అన్నారుఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థివిద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## గురువులను ఘనంగా సన్మానించిన బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేష్ గౌడ్



మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, జూలై 10. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు బెల్లంపల్లి పట్టణంలో పట్టణ అధ్యక్షులు దార కళ్యాణి ఆధ్వర్యంలో గురు పౌర్ణమి సందర్భంగా గురువారం గురు పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరు వెంకటేశ్వర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సంధర్భంగా సీనియర్ యోగా గురువు రేవల్లి రాజలింగు, శిశు మందిర్ స్కూల్ ప్రధాన ఆచార్యులు ఇంగు భాగ్యలక్ష్మి, నృత్య కళ హనుమన్ల మధుకర్, కూచిపూడి నాట్య కళ గురువు అల్లాడి అర్చనలను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... అనేక సంవత్సరాలుగా గురుస్థానంలో ఉండి అన్ని రంగాలలో విద్యాబుద్ధులు అందిస్తున్న గురువులందరిని సన్మానించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోయల ఎమాజీ, జిల్లా ప్రధాన కార్యదర్శిలు పట్టి వెంకట కృష్ణ, దుర్గం అశోక్, అసెంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్, సీనియర్ నాయకులు పానుగంటి మధు, జిల్లా కార్యదర్శి కోయల్కర్ గోవర్ధన్, జిల్లా కౌన్సిల్ సభ్యులు శనిగారపు శ్రావణ్, సీనియర్ నాయకులు జీదుల రాములు, వేల్పుల రాజయ్య, గంపల చంద్రమౌళి, పట్టణ కార్యదర్శి గుడిసెల రాజశేఖర్, రాజేశ్వరి, తోటపల్లి ఓం సాయి, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా నియోజకవర్గ ఇన్చార్జి కె.కె మహేందర్ రెడ్డి గారి జన్మ దిన వేడుకలు



ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధిముస్తాబాద్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ కె.కె మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూతెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించి సిరిసిల్లలో ఉద్యమ సారథిగా ముందుండి నడిపించారు అన్నారుబి ఓడిన గెలిచిన సిరిసిల్ల ప్రజలను ఇప్పుడు తన గుండెల్లో పెట్టుకొని చూసుకునే నాయకుడు మన కేకే అన్నారుబి అనునిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల సాధకబాధకాలలో పాలుపంచుకొని ప్రజానాయకుడైనాడు అన్నారుబిఆయన ఇలాగే నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని మండల ప్రజల తరఫున కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుల తరఫున ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నాము అన్నారుఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి నర్సింలు మాజీ ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండం రాజిరెడ్డి జిల్లా నాయకులు మండల నాయకులు సీనియర్ నాయకులు వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పాల్గొన్నారు

## పుట్టినరోజు వేడుకల్లో తోట ఆగన్న

ముస్తాబాద్ మండలం లో మాతృశ్రీ గార్డెన్ లో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు



డబ్బేడా రాజు కుమారుని మొదటి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న రాజన్న సిరిసిల్ల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట ఆగన్న .మరియు ముస్తాబాద్ మండల పార్టీ అధ్యక్షులు సురేందర్ రావు,సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, ఎల్లారెడ్డిపేట మాజీ సెస్ డైరెక్టర్ కుంభాల మల్లారెడ్డి,జిల్లా మాజీ కో అప్షన్ మెంబర్ సర్వర్ పాషా,ముస్తాబాద్ మాజీ సర్పంచ్ గాండ్ల సుమతి,మాజీ ఎంపీటీసీ బొప్ప శ్రీధర్, ఫ్యాక్స్ డైరెక్టర్ కట్ట బాపూరావు,ముస్తాబాద్ మండల బి ఆర్ ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు కల్వకుంట్ల శ్రీనివాస్ రావు, మహిళా నాయకురాలు కుర్ర సావిత్రి ముస్తాబాద్ మండల యూత్ అధ్యక్షులు శీలం స్వామి, బి.ఆర్.ఎస్ పార్టీ సోషల్ మీడియా వారియర్స్ పరిధిపేట వెంకటేష్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు శేరయ్య, కేటీఆర్ సేన మండల అధ్యక్షులు వంగూరి దిలీప్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా జిల్లా కాంగ్రెస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గడ్డం సాగర్ రెడ్డి జన్మదిన వేడుకలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏడుకొండల్ మామిడి తిరుమలగిరి సాగర్ మండలం, తిరుమలగిరి సాగర్ న్యూస్ మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ నాయకులు రమావత్ రమేష్ నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గడ్డం సాగర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ,మిఠాయిలు పంచి, బాణసంచాలు కాల్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బాలు నాయక్ ,యువజన కాంగ్రెస్ మాజీ నియోజకవర్గం ఉపాధ్యక్షులుమేరావత్ ముని నాయక్ ,యువజన కాంగ్రెస్ జిల్లా సహా కార్యదర్శి ధరావత్ హరినాయక్ ,యువజన కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు అనుముల అంజి, మండల కాంగ్రెస్ నాయకులు కత్తి యాదిగిరి రెడ్డి,సపావత్ రవి నాయక్,పగడాల సైదులు,నాగ నాయక్,నగేష్ నాయక్,శంకర్ నాయక్,అక్రమ్ వెంకట్, ముని, దగ్గే సాయి,నరేష్ నాయక్,నాగార్జున రెడ్డి, పోలె పల్లి అంజి, సర్దార్, హనుమంతు,మహేష్,కృష్ణ, మంగ్ల,చందర్,భాష్య నాయక్, గోపి,పాండు,సేవా, కిచ్చ,అనిల్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఫీజులు వసూలు చేస్తున్న కళాశాల గుర్తింపును రద్దు చేయాలి...

ఇంటర్మీడియట్ విద్యా మండలి డిప్యూటీ సెక్రటరీ కి వినతి పత్రం అందజేసిన బి డి ఎస్ ఎఫ్ నాయకులు..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 10 హైదరాబాద్ ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా తమ ఇష్టానుసారంగా అక్రమంగా ఫీజులు వసూలు చేయడంతోపాటు ఇంటర్మీడియట్ పుస్తకాల పేర్లతో విద్యా వ్యాపారం చేస్తున్న కళాశాల గుర్తింపును రద్దు చేయాలని బి.డి.ఎస్.ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ పగడాల రమేష్ ,పి.డి.ఎస్.యు జిల్లా సహాయ కార్యదర్శి కె.సోమశేఖర్ డిమాండ్ చేశారు.గురువారంనాడు రాష్ట్ర రాజధాని అమరావతి లోని ఇంటర్మీడియట్ విద్యా మండలి డిప్యూటీ సెక్రటరీ ఇందిరా గారికి వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా బహుజన డెమొక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ బి.డి.ఎస్.ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ పగడాల రమేష్ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) జిల్లా సహాయ కార్యదర్శి కె.సోమశేఖర్ మాట్లాడుతూ కర్నూలు జిల్లా ఆదోని పట్టణంలోని జూనియర్ కళాశాల నందు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి, తమ ఇష్టానుసారంగా ఫీజులను వసూళ్లు చేయడంతో పాటు ఇంటర్మీడియట్ కోర్సుల ద్వారా నీట్, జెఈఈ మెయిన్స్, జిప్మర్ పుస్తకాల పేర్లతో వ్యాపారం చేస్తున్నారని అన్నారు .ప్రధానంగా కళాశాల యాజమాన్యం విద్యార్థులను ,విద్యార్థుల తల్లిదండ్రులను మభ్యపెట్టి ఇంటర్మీడియట్ పుస్తకాలను ఐఐటి, జేఈఈ మెయిన్స్, నీట్ పేర్లతో అక్రమంగా వేలాది రూపాయలను పుస్తకాల రూపంలో విద్యా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా ఇంటర్మీడియట్ కోర్సు కు వేలాది రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు. అంతేకాకుండా ఆదోని పట్టణంలో మరికొన్ని జూనియర్ కళాశాలలో రేకుల షెడ్ల కింద విద్యను బోధిస్తూ లక్షల రూపాయలు ఫీజుల రూపంలో దన్నుకుంటున్నారని, కళాశాల విద్యార్థులకు ఆట స్థలాలు లేవని, కళాశాలలు సమయపాలన పాటించడం లేదని అన్నారు. జిల్లాలోని ఆర్ఐఓ గారు నిద్రావస్థలో ఉండడం వలన ప్రైవేట్ కార్పొరేటర్ జూనియర్ కళాశాలలు అక్షరాలతో లక్షల వ్యాపారం కొనసాగిస్తున్నారని ఆరోపించారు .కావున ఇంటర్మీడియట్ విద్యా మండలి అధికారులు తక్షణమే స్పందించి అక్షర శ్రీ జూనియర్ కళాశాలపై తనిఖీలు నిర్వహించాలని, పుస్తకాల రూపంలో చేస్తున్న వ్యాపారాన్ని అరికట్టాలని,కళాశాల గుర్తింపును రద్దు చేయాలని కోరారు. అంతేకాకుండా ఆదోని పట్టణంలో ఉన్న మరి కొన్ని జూనియర్ కళాశాలలపై ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహించాలని , ప్రభుత్వ నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.



## విద్యార్థులకు బ్యాగులు అందజేసిన యువత జనం కోసం స్వచ్ఛంద సేవా సంస్థ

మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, జూలై 10.క్యాతన్ పల్లి మున్సిపాలిటీ భగత్ సింగ్ నగర్ లోని ప్రాథమిక పాఠశాలలో యువత జనం కోసం స్వచ్ఛంద సంస్థ దాతల సహకారం తో 56మంది విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లెరాజు తవక్కల్ విద్యాసంస్థల అధినేత అబ్దుల్ అజీజ్ ,గాండ్ల సమ్మన్న మాజీ వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి ల చేతుల మీదుగా గురువారం స్కూల్ బ్యాగ్ లు పంపిణీ చేశారు.ఈ సంధర్భంగా నాయకులు మాట్లాడుతూ.... గురుపౌర్ణమి సంధర్భంగా యువత జనం కోసం స్వచ్ఛంద సంస్థ మంచి కార్యక్రమాన్ని చేయడం హార్షనీయమన్నారు. గత 8సంవత్సరాల నుంచి రామకృష్ణాపూర్ పట్టణంలో యువత జనం సభ్యులు సేవలు చేస్తున్నారనీ భవిష్యత్ లో కూడా ఇంకా ఎక్కువ సేవలు చేయాలని సంస్థ సభ్యులనీ అభినందించారు .యువత అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేష్ మాట్లాడుతూ... యువత స్వచ్ఛంద సేవా సంస్థ కు సహాయం చేస్తున్న దాతలందరికీ ముఖ్య అతిథులకు కృతజ్ఞతలు చెప్పారు.. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్లు రమాదేవి, శోభ, నాయకులు గూడ సత్తన్న,కోక్కుల సతీష్, సంగ రవి యాదవ్, భాస్కర్, యువత ఉపాధ్యక్షుడు వెరైటీ తిరుపతి , కార్యదర్శి కరుణాకర్, సభ్యులు పాల్గొన్నారు.

# శంకర్‌పల్లిలో విజేత సూపర్ మార్కెట్ 150వ స్టోర్ ను ప్రారంభించిన చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని సంగారెడ్డి రోడ్డులో గురువారం నూతనంగా ఏర్పాటు చేసిన విజేత సూపర్ మార్కెట్ 150 వ స్టోర్ ను చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య ముఖ్య అతిథిగా హాజరై, కొబ్బరికాయ కొట్టి, రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి, లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యాదయ్య సూపర్ మార్కెట్ భవన యజమానులు పురం గోపికృష్ణ, మాజీ సర్పంచ్ రాజశేఖర్ లను అభినందించి, శాలువాలతో సత్కరించి, మిఠాయి తినిపించారు. సూపర్ మార్కెట్ యాజమాన్యం, భవన యజమానులు కలిసి ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సత్కరించి బుద్ధుడి జ్ఞాపికను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ పరిధిలో సూపర్ మార్కెట్ ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. విజేత సూపర్ మార్కెట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సందీప్ చౌదరి మాట్లాడుతూ 1999లో ప్రారంభించిన విజేత సూపర్ మార్కెట్ ఒక బ్రాండ్ గా నిలిచిందని, 25 ఏళ్లుగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వినియోగదారులకు నాణ్యమైన సేవలందిస్తున్నదని చెప్పారు. ఇప్పుడు శంకర్‌పల్లిలో ప్రారంభించడం ఆనందంగా ఉందని, ఈ అవకాశాన్ని కస్టమర్లు వినియోగించుకోవాలని కోరారు. అన్ని జిల్లాల్లో విస్తరిస్తామని, కస్టమర్లకు నాణ్యమైన సేవలందిస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యోగేష్, ఎంపీడీవో వెంకయ్య గౌడ్, స్టోర్ ల ఇంచార్జ్ బిజినెస్ హెడ్ హరికృష్ణ మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ దండు రాజేశ్వర్, మాజీ ఎంపీటీసీ అశోక్ కుమార్, మాజీ సర్పంచ్ ప్రకాష్, నాయకులు బాలకృష్ణ, రంగారెడ్డి జిల్లా జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షుడు సలీం తదితరులు పాల్గొన్నారు.



## 30 వ సారి కొండగట్టు గిరి ప్రదక్షిణ

మన సాక్షి గొంతుక/మల్యాల, నేరెళ్ళ శ్రీనివాస్మల్యాల మండలం కొండగట్టు గిరిప్రదిక్షణ చిలుకూరి బాలాజీ స్వామి శివాలయం ప్రధాన అర్చకులు శ్రీ సురేష్ ఆత్మారాం ఆద్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ గిరిప్రదిక్షణ ప్రతి పౌర్ణమి రోజు జరుగుతుంది.ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ కొండ చుట్టూ తిరగడమే గిరి ప్రదక్షిణ. కొండ చుట్టూ కుడివైపుగా ప్రదక్షిణ చేయాలి.కొండగట్టు గిరి ప్రదీక్షణ వల్ల మోక్షం సిద్ధిస్తుంది, శని పీడ గ్రహ దోషాలు పోతాయన్నారు. గిరి ప్రదక్షిణ కోసం వేసే ప్రతీ అడుగు సంతోషాన్ని, భక్తి భావం పెంచుతుందన్నారు. గిరి ప్రదిక్షణ ను మహోత్తర కార్యంగా చాలా మంది భావించి రాష్ట్ర నలుమూలల నుండి ప్రతి పౌర్ణమి రోజు ఉదయాన్నే భక్తులు కొండగట్టు చేరుకొని గిరి ప్రదీక్షణలో పాల్గొని స్వామి వారిని దర్శనం చేసుకోని కృపకు పాత్రులవుతున్నారని తెలిపారు.



## గురు పూర్ణిమ సందర్భంగా గ్రీన్ ఇండియా శ్రీ చైతన్య స్కూల్.

మన సాక్షి గొంతుక గద్వాల జిల్లా ప్రతినిధి జూలై 10 జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో శ్రీ చైతన్య స్కూల్ లో గ్రీన్ ఇండియా కార్యక్రమంలో భాగంగా నిరంతరం స్వధర్మాన్ని ధర్మసూక్ష్మాన్ని బోదిస్తు విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దే గురువుల ప్రాశస్తం గురించి మరియు వ్యాస మహర్షి గురించి తెలియపరుస్తు పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయరత్నం మరియు డీన్ శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి,వన సంరక్షణ మరియు పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను తెలియజేస్తు భావి తరాల భవిష్యత్తుకు చెట్లే ఆధారం అని వాటిని రక్షించడం మన అందరి బాధ్యత అని గుర్తు చేశారు.

## మన సాక్షిగొంతుక వార్తకు స్పందించిన అధికారులు

### కదిలి వచ్చిన అధికారులు సమస్యను వెంటనే.. పరిష్కారం చేసిన మహేశ్వరం ఏ ఈ చక్రపాణి



మన సాక్షి

పెద్దపులి నాగారం గ్రామంలో.. విద్యార్థులకు పొంచి ఉన్న ముప్పు

దయచేసి మమ్మల్ని కాపాడండి.. అంటున్న విద్యార్థులు

మన సాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో ఉన్నటువంటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ గోడ పక్కన ట్రాన్స్ఫారం ఉండడంతో.. అక్కడ ఉన్న చెట్లు చిన్నపాటి గాలి రావడం తో పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడుతున్న ఈ అంటూ విద్యార్థులు తెలియజేశారు అలాగే ఈ యొక్క ట్రాన్స్ఫారం స్కూల్ గోడ నుండి తరలించడం కోసం గత మూడు సంవత్సరాల క్రిందటనే పక్కన మార్చడం కోసం అన్ని ఏర్పాట్లు చేసినప్పటికీ అధికారులు ఇప్పటికీ పట్టించుకోకపోవడం వెంటనే స్పందించి ఈ యొక్క సమస్య నుండి విద్యార్థులకు విముక్తి కల్పించాలని విద్యార్థులు కోరుకుంటున్నారు మరియు విద్యార్థి విద్యార్థులు తల్లిదండ్రులు కూడా దీనిపై వెంటనే స్పందించాలని కోరారు.. ఈ విషయం పైన మహేశ్వరం ఏఈ చక్రపాణి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది పరిస్థితి డేంజర్ లో ఉంది పిల్లలు చదువుకుంటారు వర్షాకాలం చెట్లు ముట్టుకున్న కరెంట్ షాట్ తగిలే అవకాశం ఉంది అంటూ ఫోన్ కాల్ చేసి చెప్పినప్పటికీ. అవి చెట్లు మాత్రం ముందుగా కొట్టిస్తాను ట్రాన్స్ఫారం అధికారులతో మాట్లాడి వెంటనే తీయిస్తానని తెలియజేయడం జరిగింది మరియు గ్రామంలో ఉన్నటువంటి హనుమాన్ దేవాలయం దగ్గర ఒక వేప చెట్టు ఉండడం వలన అక్కడ ఉన్నటువంటి నాలుగు ఐదు ఇండ్లలో కరెంట్ షాట్ రావడం జరుగుతుంది ఈ విషయాన్ని కూడా ఏఈ చక్రపాణి కి తెలియజేయడం జరిగింది వర్షాకాలం కాబట్టి గాలులో వేస్తుంటాయి రాత్రి వేళల్లో కరెంటు సమస్యలు తలెత్తుతాయి ముఖ్యంగా స్కూల్లో పిల్లలు చదువుకునే టైంలో అక్కడ ఏదైతే మంటలో వస్తున్నాయో వెంటనే చెట్లను తీయించి అక్కడి నుంచి ట్రాన్స్ఫారం పక్కనే ఏర్పాటు చేసినటువంటి దానిపైన ఏర్పాటు చేయాలని గ్రామస్తులు అందరు కూడా విజ్ఞప్తి చేయడం జరుగుతుంది

10 Jul 2025 - Page 6

మన సాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో విద్యార్థులకు పొంచి ఉన్న ముప్పు. మరియు స్కూల్ గోడకి ట్రాన్స్ఫారం అనుకోని ఉండడంతో.. చిన్న పార్టీ గాలికి మంటలు ఎగిసిపడుతున్నాయి.



దయచేసి మమ్మల్ని కాపాడండి అంటూ విద్యార్థులు చెప్పడంతో గ్రామంలో ఉన్న కరెంట్ తీగలకు చెట్ల కొమ్మలు అన్ని తీసివేయడం జరిగింది అలాగే ఆ యొక్క స్కూల్ దగ్గర ఉన్నటువంటి ట్రాన్స్ఫారం ని తొందరగా.. తరలించాలని కోరగా వెంటనే స్పందించిన అధికారులు.. వీలైనంత తొందరలోనే.. అక్కడినుండి ట్రాన్స్ఫారం తీసి పక్కకు ఏర్పాటుచేసిన దానిపై పెట్టిస్తానని ఏఈ చక్రపాణి మహేశ్వరం తెలియజేయడం జరిగింది

## బీఆర్ఎస్ రాష్ట్రానికి చేసిన ద్రోహాన్ని ప్రజలు గమనిస్తున్నారు పాండురంగారెడ్డి



మనసాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి గురువారం విలేఖరులకు అందిజేసిన ఒక ప్రకటనలో పాండురంగా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పోరాటాన్ని ప్రజలు గమనించాలని బిఆర్ఎస్ అధికారంలో వుండగా కృష్ణా జలాల్లో తెలంగాణకు 36 శాతం చాలని, ఏపికి 64 శాతం తీసుకోవచ్చు అంటూ బిఆర్ఎస్ అదినేత నాటి ముఖ్యమంత్రి కెసిఅర్ తెలంగాణకు ద్రోహం చేసారనిగత బీఆర్ఎస్ ప్రభుత్వం పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేసి ఉంటే, కృష్ణా, గోదావరి నదీ జలాల్లో తెలంగాణకు మరింత ఎక్కువ వాటా వచ్చేది. తెలంగాణకు అదనంగా 220 టిఎంసిల నీటి వినియోగం పెరిగేది.కమీషన్ల కక్కుర్తితో కాళేశ్వరం పేరుతో కూళేశ్వరం నిర్మాణం చేసి లక్ష కోట్ల ప్రజా దన్నాన్ని దుర్వినియోగం చేసి దుర్మార్గంగా మాట్లాడుతున్నారని అన్నారుతప్పులన్నీ బిఆర్ఎస్ చేసి, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం హాస్యాస్పదమని బిఆర్ఎస్ చేస్తున్న విమర్శలను,తప్పుడు ప్రచారాలను ప్రజలు గ్రహించాలని కప్పాటి పాండురంగా రెడ్డిరంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ తెలియజేశారు

## సాయినాధుడి సేవలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు శివ ప్రకాష్



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి గురుపౌర్ణమి సందర్భంగా చైతన్యపురి డివిజన్ శ్రీ వెంకట సాయి నగర్ సాయిబాబా ఆలయంలో గురువారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు శివ ప్రకాష్ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి, స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శివ ప్రకాష్ కు తీర్థప్రసాదాలు అందజేసి, స్వామివారి శేషవస్త్రంతో సత్కరించారు. ఈ సందర్భంగా శివ ప్రకాష్ మాట్లాడుతూ సాయినాధుడి దీవెనలతో కాలనీ వాసులు సుఖసంతోషాలతో ఆనందంగా ఉండాలని స్వామివారిని కోరుకున్నట్టు తెలియజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మిత్రులు అజయ్ కుమార్, రవి యాదవ్, ప్రవీణ్ చారి, సాయి సుబ్బు, గణేష్, తరుణ్, పవన్, గని, మహేష్ తదితరులు పాల్గొన్నారు



## కల్తీ కల్లు తాగి చనిపోయిన కుటుంబాలకు ఒక్కొక్కరికి 20 లక్షలు చెల్లించాలి.. ఎమ్మెల్సీ కవిత

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 10 హైదరాబాద్ లో కల్తీ కల్లు బారిన పడి ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరం.అని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మృతుల కుటుంబాలను వెంటనే ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలవాలి అని ఒక్కొక్క కుటుంబానికి 20 లక్షల రూపాయల నష్టపరిహారం అందించాలని ప్రభుత్వన్ని డిమాండ్ చేస్తున్నాం.హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంది మెరుగైన చికిత్స అందించాలని కోరుతున్నాకుటుంబం కోసం కాయకష్టం చేసే కష్టజీవులు కల్తీ కల్లు బారిన పడకుండా జాగ్రత్త పడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని ఆమె అన్నారు.ఇంతమంది చనిపోతే ఇప్పటి వరకూ ఎలాంటి చర్యలు తీసుకోకాపోవడం చాలా దారుణం. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో ప్రజలకు చెప్పాలి. అని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.




## ఉత్సాహభరితంగా తెలంగాణ రాష్ట్ర జూనియర్ గర్ల్స్ ఫుట్బాల్ ఛాంపియన్షిప్స్ పోటీలు


మన సాక్షి గొంతుక ప్రతినిధి:రామకృష్ణాపూర్, జూలై 10.రెండో రోజు రామకృష్ణపూర్ ఠాగూర్ స్టేడియంలో నిర్వహించిన ఫుట్బాల్ లీగ్ మ్యాచెస్ లో మెదక్ తో రంగారెడ్డి టీం 0- 7 తేడాతో, ఆదిలాబాద్ తో నిజామాబాద్ టీం 0-3 తేడాతో గెలిచింది. ఖమ్మం తో నల్గొండ (0-0),వనపర్తి తో మహబూబ్ నగర్ (0-0) డ్రా గా ముగించాయి.లీగ్ స్టేజి లో గెలిచిన ఆదిలాబాద్, రంగారెడ్డి, నిజామాబాద్, ఖమ్మం నల్గొండ, మహబూబ్ నగర్, గద్వాల్, వనపర్తి 8 టీమ్స్ క్వార్టర్ ఫైనల్ చేరగా గురువారం మధ్యాహ్నం నుండి క్వార్టరఫైనల్స్ లో 1.నల్గొండ / మహబూబ్ 2.నిజామాబాద్ / గద్వాల్ 3.రంగారెడ్డి / ఆదిలాబాద్ 4.వనపర్తి / ఖమ్మం జట్లు తలపడనున్నాయి. నిర్వాహకులు తెలిపారు.

## తురక కాషా సంక్షేమ సంఘం నూతన కమిటీ ఏర్పాటు





మన సాక్షి గొంతుక గద్వాల్ జిల్లా ప్రతినిధి జులై 10ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ జుబేర్ మరియు రాష్ట్ర గౌరవ సలహాదారులు చోటే హుస్సేన్ మియా ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా నుతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది జిల్లా అధ్యక్షులు ఖాజావలి ఉపాధ్యక్షులు రుఖ్మతుల్లాప్రధాన కార్యదర్శి సమీ ఉల్లసహాయ కార్యదర్శి రహమతుల్లా జిల్లా ఇన్చార్జ్ షరీఫ్ గౌరవ అధ్యక్షులు ఎండి షబ్బీర్ నీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది జిల్లా అధ్యక్షులు వలి మాట్లాడుతూ తూర్కాశ అభివృద్ధికై తన వంతు కృషి చేస్తానని విద్యాపరంగా ఆర్థికపరంగా వెనుకబడి ఉన్నారని తూ కాశకులాన్ని ప్రభుత్వం గుర్తించి సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో అందించాలని ఆయన కోరారు



# సాయినాథుడి సేవలో శంకర్‌పల్లి సిఐ శ్రీనివాస్ గౌడ్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి గురుపౌర్ణమి సందర్భంగా మున్సిపల్ పరిధిలోని సాయికాలనీలో వెలసిన సాయిబాబా ఆలయంలో గురువారం శంకర్‌పల్లి సిఐ శ్రీనివాస్ గౌడ్ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి, స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సిఐకు తీర్థప్రసాదాలు అందజేసి, ఆలయ కమిటీ స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సాయినాథుడి దీవెనలతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆనందంగా ఉండాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలియజేశారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. సాయి నామ స్మరణతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగిపోయింది. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నరోత్తం రెడ్డి, మహిపాల్ రెడ్డి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ ప్రజలు అవాస్తవలను, అపోహలను, ఆధారాలు లేని మాటలను నమ్మవద్దు. ఎస్సై జి.రాజశేఖర్




మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, జూలై 10.గత కొన్నిరోజుల క్రితం రామకృష్ణాపూర్ పట్టణంలోనీ కాకతీయ కాలానికి చెందిన గొల్లపల్లి శ్రీనాథ్( 25) అనే యువకుడికి నడుము నొప్పి రావడంతో అతన్ని తన తండ్రి పట్టణంలో గల ఒక ప్రయివేట్ వైద్యుడి వద్దకు తీసుకుపోగా అతనికి ఆ వైద్యుడు ఇంజక్షన్ వేసి, టాబ్లెట్ ఇవ్వడంతో కొద్దిగా నొప్పి తగ్గినదని శ్రీనాథ్ తన ఇంటికి తిరిగి వెళ్లిన కొద్దిసేపటికి,అతని నోట్లో నుండి నురగలు రావడంతో వెంటనే మంచిర్యాల లోని ఒక ప్రయివేట్ హాస్పిటల్ తీసుకెళ్లగా అక్కడ డాక్టర్ అతన్ని పరిశీలించి చనిపోయాడని చెప్పడంతో,మృతుడి తండ్రి పోలీస్ స్టేషన్ కు వచ్చి ఇచ్చిన దరఖాస్తు ప్రకారం రామకృష్ణాపూర్ ఎస్సై రాజశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారనే విషయం పట్టణంలోనీ ప్రజలందరికి తెలిసినదే. గత కోన్ని రోజుల నుండి కొంతమంది ఇట్టి విషయాన్ని పక్కదారి పట్టించి, బాధితులకు, పట్టణంలోని ప్రజలకు అవాస్తవాలను, లేనిపోని అపోహలను సృష్టించి అదేపనిగా తప్పుడు ప్రచారం చేస్తూ, ప్రజలలో అభద్రతభావాన్ని కల్పిస్తున్నారు.ఈ విధమైన చర్యల వలన ప్రజలకు చట్టం మీద న్యాయం మీద నమ్మకం పోయేలా కొందరు వ్యక్తులు ప్రవర్తిస్తున్నారు.ఈ విషయంలో మృతుడి తండ్రి ఇచ్చిన దరఖాస్తు ప్రకారం కేసు నమోదు చేసి, మంచిర్యాలలోని ప్రభుత్వ హాస్పిటల్ లో శ్రీనాథ్ మృతదేహంకు శవపరీక్ష చేపించడం జరిగిందనీ, మృతుడి మరణానికి సరైన మరణ కారణం తెలుసుకోవడానికి గాను ఎఫ్ ఎస్ ఎల్ (ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ ) నివేదిక రావాల్సి ఉన్నదని, ఆ నివేదిక రాగానే తదుపరి చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నామని ఎస్సై . రాజశేఖర్ తెలిపారు.ఒకవేళ మృతుడు శ్రీనాథ్ చనిపోవడానికి రామకృష్ణాపూర్ లోని ప్రయివేట్ వైద్యుడు వేసిన ఇంజక్షనే కారణం అనీ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ నివేదికలో వచ్చినట్లయితే, ఆ నివేదిక ఆధారంగా ప్రయివేట్ వైద్యుడి మీద చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై రాజశేఖర్ అన్నారు.ఈ కేసు విషయంలో బాధితులు పట్టణ ప్రజలు ఎవరు కూడ తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని విజ్ఞప్తి చేసారు.అలాగే ఎవరైనా వ్యక్తులు ఈ విషయంలో అవాస్తవాలను, అపోహలను తప్పుగా ప్రచారం చేస్తే అలాంటి వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై రాజశేఖర్ హెచ్చరించారు.

# ప్రతి ఇంటి నుండి బోనాలు సమర్పణ.. సిహెచ్ యాదయ్య

,అమీర్పేట్ గ్రామంలో.. గురు పౌర్ణమి సందర్భంగా. బొడ్రాయికి బోనాలు సమర్పించుకున్న భక్తులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య




మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండలం అమీర్పేట్ గ్రామంలో గురు పౌర్ణమి సందర్భంగాగత సంవత్సరం పౌర్ణమి రోజున బొడ్రాయి శంకుస్థాపన కార్యక్రమం జరుపుకోవడం జరిగింది ఈ సంవత్సరం అంగరంగ వైభవంగా బొడ్రాయి అభిషేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది తదుపరి బొడ్రాయికి ప్రతి ఇంటి నుండి బోనం తీసుకోవచ్చు నైవేద్యం ఎక్కించారు మన గ్రామ దేవత బొడ్రాయి గ్రామం లో ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, మాజీ సర్పంచ్ బసవ శ్రీశైలం గౌడ్, మాజీ ఎంపీటీసీ పెంటల కుమారి రాయప్ప, మాజీ ఉపసర్పంచ్ పోతుల నర్సింగ్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవుల యాదయ్య, మాజీ సాగునీటి చైర్మన్ సిహెచ్ . యాదయ్య, ఆవుల నర్సింహా, ఆవుల అశోక్, మాధురి చంద్రయ్య,మరియు, భక్తులు, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు

# శిష్యుని జీవితాన్ని తీర్చిదిద్దే శిల్పి..గురువు – శ్రీరాములు అందెల



మనసాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడ గ్రామంలోని శ్రీ నల్లపోచమ్మ తల్లి దేవాలయంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు గురు పూర్ణిమ సందర్భంగా ఈరోజు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు శ్రీ నల్లపోచమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం ప్రసిద్ధ గురువర్యులు శ్రీ శ్రీ శ్రీ కోమండూరి శేషాచార్యులు కి శ్రీరాములు పాదపూజ చేసి ఘనంగా సత్కరించి గురువర్యుల ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ గురు సేవలు, ఆధ్యాత్మిక మార్గదర్శనం మన ప్రాంత ప్రజలకు ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సంస్కృతి పరంగా గురుపూర్ణిమకు ఉన్న ప్రాముఖ్యతను గుర్తుచేస్తూ ప్రతి ఒక్కరు తమ గురువులను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి గంగాపురం వెంకట్ రెడ్డి , అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు తులసి ముఖేష్ ముదిరాజ్, పసునూరి బిక్షపతి చారి, మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కోడూరు సోమేశ్వర్, ప్రధాన కార్యదర్శి గాజుల మధు, మాజీ కార్పొరేటర్లు కీసర హరినాథ్ రెడ్డి, చెవ్వ శ్రవణ్ కుమార్, భీమ్ రాజ్, నీలా రవి నాయక్, ఇంద్రవత్ రవి నాయక్, అమర్నాథ్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు సూల ప్రభాకర్, ధ్యాసాన్ని తిరుపతి రెడ్డి, తుమ్మల రమేష్, విక్కీ సాగర్, అంజిరెడ్డి, మురళి చారి, కృష్ణారెడ్డి, పాండురంగా రెడ్డి, శ్యామ్ సుందర్ రావు, వేణుగోపాల్ రెడ్డి, మహిళా మోర్చా నాయకురాలు హైందవి రెడ్డి, బీజేవైఎం నాయకులు రవీందర్ రెడ్డి, రాఘవేందర్ గౌడ్, నిఖిల్ సింగ్, మనీష్ ముదిరాజ్ జెడి పవన్ మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్లు కేజీ వీల్స్ తో రోడ్డు పైకి వస్తే కేసులు....




జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం మన సాక్షి గొంతుక: 10 జులైట్రాక్టర్లు కేజీ వీల్స్ తో రోడ్డు పైకి వస్తే కేసులు నమోదు చేస్తామని గొల్లపెల్లి ఎస్ఐ ఎం కృష్ణసాగర్ రెడ్డి హెచ్చరించారు.ఎస్సై మాట్లాడుతూ కోట్ల రూపాయలతో నిర్మించిన రోడ్లపైకి కొందరు వ్యక్తులు తమ ట్రాక్టర్ కేజీ వీల్స్ తో రావడం వల్ల బీటీ రోడ్లు , తారు రోడ్లు డ్యామేజ్ అవుతున్నాయన్నారు. కేజీ వీల్స్ తో రోడ్లపైకి వస్తే కేసులు నమోదు చేసి ట్రాక్టర్లు సీజ్ చేస్తామన్నారు.

# షిరిడి సాయినాథుని ఆశీస్సులు పొందిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మనసాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడలో గురు పౌర్ణమి సందర్భంగా షిరిడి సాయినాధుని ఆలయాన్ని సందర్శించిన బిమహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి భక్తులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ:"గురువులు మన జీవితాన్ని మార్గనిర్దేశం చేసే మహానుభావులు. ఆశీస్సులతోనే మన ప్రయాణం సార్థకమవుతుంది," అని అన్నారు.తదుపరి, ఆమె అందరికీ గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.





# మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి అకాల మృతికి సంతాపం తెలిపిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మహేశ్వరం మండలం దిల్వార్ గూడ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి దురదృష్టవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో అకాలమరణం చెందారు. ఈ విషాద వార్త తెలుసుకున్న మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆయన నివాసానికి వెళ్లి భౌతికకాయానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి దుఃఖంలోభాగస్వాములు అయిన సబితా ,"చంద్రశేఖర్ రెడ్డి గ్రామాభివృద్ధికి ఎంతో కృషి చేశారు. ఆయన సేవలు చిరస్మరణీయంగా నిలుస్తాయి" అని పేర్కొన్నారు.అలాగే ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబానికి ధైర్యం చెప్పారు.



# కార్మికుల ప్రాణాలతో ఆట జిహెచ్ఎంసి అధికారుల నిర్లక్ష్యం

## ప్రమాదం జరిగితే పూర్తి బాధ్యత మున్సిపల్ అధికారులదే

హైదరాబాద్, జూలై 2 (మన సాక్షి గొంతుక)రాజేంద్రనగర్ సర్కిల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నేషనల్ హైవే రోడ్డుపై కార్మికులతో సెంటర్ డివైడర్లపై పారిశుధ్య పనులు చేయించడం ప్రమాదకరమని, ఈ విధంగా పనులు కొనసాగిస్తే ప్రమాదం జరిగితే పూర్తి బాధ్యత మున్సిపల్ అధికారులదేనని ఏఐటీయూసీ నేతలు హెచ్చరించారు.తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రత్నం, రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి జిహెచ్ఎంసి అడిషనల్ కమిషనర్ (శానిటేషన్) సి.ఎన్. రఘు ప్రసాద్ ను గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు.నేషనల్ హైవే రోడ్డుపై వాహనాలు అతివేగంగా ప్రయాణించే పరిస్థితుల్లో సెంటర్ డివైడర్లపై పనిచేస్తున్న కార్మికులు ప్రాణాపాయంలో ఉన్నారని పేర్కొన్నారు. ఎలాంటి భద్రతా చర్యలు లేకుండా పనులు చేయించడం వల్ల యాక్సిడెంట్లకు అవకాశముందని, కార్మికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని విమర్శించారు.కార్మికులకు ప్రమాదం జరిగితే దానికి పూర్తి బాధ్యత మున్సిపల్ అధికారులదేనని స్పష్టం చేశారు.గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పారిశుధ్య కార్మికులకు 15 క్యాజువల్ లీవులు కల్పిస్తూ సర్కులర్ ఇచ్చిన విషయాన్ని గుర్తుచేస్తూ, ఆ లీవులు అమలులోకి వచ్చేలా పేస్ స్కానింగ్ యాప్‌లో ప్రత్యేక ఆప్షన్ కల్పించాలని కోరారు.వినతిలో పేర్కొన్న అంశాలపై వెంటనే చర్యలు తీసుకుంటామని అడిషనల్ కమిషనర్ హామీ ఇచ్చినట్లు సమాచారం. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు మద్దిలేటి పాల్గొన్నాడు.



# సాయిబాబా మరియు ఖిల్లా మైసమ్మ తల్లిని దర్శించుకున్న దేప భాస్కర్ రెడ్డి


మనసాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని రామకృష్ణాపురం డివిజన్లో అల్మాపురి సాయిబాబా మందిరంలో గురు పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు అనంతరం ఖిల్లా మైసమ్మ తల్లిని రామకృష్ణ పురం డివిజన్ చైర్మన్ సురేందర్ కుమార్ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన దేప భాస్కర్ రెడ్డి మాజీ కార్పొరేటర్ జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దేప సురేఖ భాస్కర్ రెడ్డి తో పాటు ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలక ఉపేందర్ రెడ్డి లింగస్వామి గౌడ్ జ్ఞానేశ్వర్ యాదవ్ శేఖర్ ముదిరాజ్ శ్రీశైలం పెద్దవూర సైదులు సందీప్ నబి శ్రీధర్ హరి విప్లవ రెడ్డి మరియు తదితరులుఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



## గురు పూర్ణిమ సందర్భంగా

# ఉపాధ్యాయులకు సన్మానం

పిల్లోనిగూడ, జూలై 10(మన సాక్షి గొంతుక):పిల్లోనిగూడ ప్రాథమిక పాఠశాలలో గురు పూర్ణిమ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు కిశోర్ మరియు సరితలకు చిరు సన్మానం చేశారు. వారి సేవలను గుర్తిస్తూ విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానికులు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా జుర్కి రమేష్ పటేల్ మాట్లాడుతూ"ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకులు. విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి వారు చేసే కృషి అభినందనీయమైనది. ఉపాధ్యాయులను గౌరవించడం ద్వారా చిన్నారులకు సన్మాన పట్ల గౌరవ భావన పెరుగుతుంది" అని తెలిపారు.అదే కార్యక్రమంలో మాట్లాడిన ఉపాధ్యాయులు కిశోర్,సరిత అన్నారు."ఇలాంటి గౌరవాలు మాకు మరింత బాధ్యతను గుర్తుచేస్తాయి. ప్రతి విద్యార్థి జీవితం వెలుగులు నింపేందుకు మా శ్రమను కొనసాగిస్తాం. పిల్లల విజయమే మా గౌరవం" అని పేర్కొన్నారు.కే. నరసింహ, పి. సుధాకర్, శ్రీకాంత్, విజయ్, కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.విద్యార్థులు ఉపాధ్యాయులకు పుష్పగుచ్ఛాలు ఇచ్చి ఆశీర్వాదాలు తీసుకున్నారు. పాఠశాలలో భక్తి గీతలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది



## ఘనంగా జడ్పీటీసీ సోషల్ మీడియా ఇంచార్జ్

## కలకొండ శ్రీకాంత్ జన్మదిన వేడుకలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గంగుర్రంపోడ్ మండలం నడికూడ గ్రామానికి చెందిన జడ్పీటీసీ సోషల్ మీడియా మండల ఇంచార్జ్ కలకొండ శ్రీకాంత్ జన్మదిన వేడుకలను గురువారం గుర్రంపోడ్ మండల కేంద్రం లో జడ్పీటీసీ క్యాంపు ఆఫీస్ నందు "మాజీ జడ్పీటీసీ గాలి రవి కుమార్ సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జడ్పీటీసీ రవి కుమార్ కేక్ కట్ చేసి, శాలువా తో సత్కారించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు రావులపాటి భాస్కర్, గుర్రంపోడ్ సర్పంచ్ సయ్యద్ మియా, మాజీ ఎంపీటీసీ గుండెబోయిన కిరణ్ కుమార్ యాదవ్,రావుల కొండల్ గౌడ్,భరత్ కుమార్, దాసరి సైదులు,కొమ్ము చింటు, మార్కండేయ,శ్రీను,నర్సింహా, రాములు, వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

MANA SAKSHI GONTHUKA TELUGU PAPER

విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు ,మండలల వారీగా విలేకరులు కావలెను.



Cell:9948686969 ,96763 33440

## మీడియాపై దాడి రాజ్యాంగంపై దాడిలాంటిదే:

# బీఎస్పీ దొడ్డి శ్రీనివాస్

వాక్ స్వాతంత్ర్యాన్ని అణచివేయే కుట్రలకు తెరలేపింది ప్రజాస్వామ్యంపై ముప్పు



రంగారెడ్డి, జూలై 10 (మన సాక్షి గొంతుక):"మీడియాపై దాడి చేయడం అంటే రాజ్యాంగ హక్కులపై దాడి చేయడం లాంటిదే" అని బహుజన సమాజ్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్ అడ్వకేట్ దొడ్డి శ్రీనివాస్ అన్నారు. మీడియా వెనక్కి తగ్గితే ప్రజాస్వామ్యానికి ముప్పు తప్పదని స్పష్టం చేశారు.వార్తాసంస్థలు ప్రజల పక్షాన నిలబడే గొంతుకలని, అటువంటి గొంతుకల్ని అణిచివేయాలనే కుట్రలు కొన్ని రాజకీయ పార్టీల ప్రోత్సాహంతో జరుగుతున్నాయన్నారు. "గుండాలను ప్రోత్సహిస్తూ జర్నలిస్టులపై దాడులకు పాల్పడుతున్న వారిని తక్షణమే శిక్షించాలి. కలం పవర్ ఏంటో చూపించాల్సిన అవసరం వచ్చింది" అన్నారు."మంచిని పెంచాలి, ప్రజలకు పంచాలి %-% అప్పుడే ప్రజాస్వామ్యం నిలబడుతుంది" అని పేర్కొన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ నుండి బీఎస్పీకి వచ్చిన ఆహ్వానం మేరకు జర్నలిస్టుల సంఘ సమావేశానికి హాజరుకాలేకపోయామని, అయినప్పటికీ బీఎస్పీ ఎల్లప్పుడూ మీడియాకు అండగా ఉంటుందని తెలిపారు.

## ఆవాజ్ కమిటీ బహిరంగ సభకు క్రిస్టియన్ పాస్టర్ల, క్రిస్టియన్ ప్రజల సంపూర్ణ

# మద్దతు ప్రకటిస్తూ సంఘీభావ సదస్సు



మన సాక్షి గొంతుక గద్వాల్ జిల్లా ప్రతినిధి జులై 10హరిత హోటల్ లో సమావేశమైన క్రిస్టియన్ పాస్టర్లు మరియు క్రిస్టియన్ మత పెద్దలు హాజరై గద్వాలలో ఆవాజ్ కమిటీ నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తామని తెలుపుతూ ఈరోజు సదస్సు జరిగింది. ఈ సదస్సులో వక్తలు మాట్లాడుతూ దేశంలో నానాటికి మత మైనార్టీల పై దాడులు జరుగుతున్నాయని ఇప్పటికే అనేకమందిని దారుణంగా హింసించిన సంఘటనలు ఎన్నో జరిగాయని పగడాల ప్రవీణ్ కుమార్ ని హత్య చేసిన సంఘటన మన కళ్ళముందే ఉందని ముఖ్యంగా ఉత్తర భారతంలో మైనార్టీ మతస్తులపై ఈశాన్య రాష్ట్రాల్లో గిరిజనుల మధ్య చోటు చేసుకుంటున్న సంఘటనలు యాదృచ్ఛిక సంఘటనలు కావని అవి ప్రేరేపిత సంఘటనలని పేదరికంలో మగ్గుతున్న మైనార్టీలని అభివృద్ధి భద్రత చేకూర్చకుండగా వారిపట్ల నిర్లక్షిణ్యంగా అకారణంగా విషం వెళ్లగకుతున్నారని భారత రాజ్యాంగంలో పేర్కొన్న లౌకికవాదం, మతసామరస్యం, సెక్యులరిజం పదాలను తొలగించాలని కుట్రలు జరుగుతున్నాయని భారత రాజ్యాంగం ఒక్కటే మత మైనార్టీలను కాపాడగలదని ఆ రాజ్యాంగ రక్షణకు ముప్పు వాకిలిందని ఈ ముప్పును ఎదుర్కోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ముఖ్యంగా ప్రజాస్వామ్యవాదులు, లౌకికవాదులు, సెక్యులర్ భారత రాజ్యాంగ నిర్మాతలు కలలుగన్న సర్వ మతాల ఏకీకరణ జరగాలని మతసామరస్యం వెల్లివిరియాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గద్వాలలో జరిగే భారీ బహిరంగ సభకు తాము కూడా తమ ప్రజలు కూడా తరలివచ్చి విజయవంతం చేస్తామని హామీ ఇచ్చారు. క్రిస్టియన్ మత పెద్దలు %దీ.=%. బెనహర్ రోస్, కృపాకర్, వసంత్ కుమార్, కే సుదర్శన్, విశాల్, యోషణ్, మరియు ముస్లిం మత పెద్దలు మౌలానా అబ్బా సాహెబ్, మౌలానా ఉస్మాన్ సహెబ్, దళిత ఐక్య వేదిక జిల్లా నాయకులు ఆర్. మోహన్, ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి జబ్బర్, అతికుర్ రెహ్మాన్,, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు, బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువపల్లయ్య, రహమతుల్లా, టవర్ మక్బుల్, రఫీ, షరీఫ్, మస్తాన్, సద్దాం తదితరులు పాల్గొన్నారు.

## పల్లె నరసింహకు ఘన సన్మానం



శంషాబాద్, జూలై 10 (మన సాక్షి గొంతుక):తెలంగాణ రాష్ట్ర ప్రజానాట్యమండలి ప్రధాన కార్యదర్శిగా సేవలందిస్తున్న పల్లె నరసింహను రాష్ట్ర ప్రభుత్వం సాంస్కృతిక సలహా మండలి సభ్యునిగా నియమించడాన్ని పురస్కరించుకొని సిపిఐ రాష్ట్ర కార్యాలయంలో గురువారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు, శంషాబాద్ సిపిఐ మండల కార్యదర్శి నర్రగిరి కలిసి పూలబొకే అందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ.."పల్లె నరసింహ ప్రజా సమస్యలను నాటకరంగం ద్వారా అందిస్తున్న విభిన్న కళాకారుడు. సామాజిక స్పృహ కలిగిన ఆయన వంటి వ్యక్తులు ప్రభుత్వ స్థాయిలో అవకాశం పొందడం గర్వకారణం. ఇది ప్రజల గొంతుకకు ప్రభుత్వ వేదికగా మారుతుంది" అని అన్నారు.అలాగే నర్రగిరి మాట్లాడుతూ.."కళా రంగంలో పల్లె నరసింహ పోషిస్తున్న పాత్ర అమోఘం. ప్రజానాట్యమండలి ద్వారా సామాజిక విప్లవాన్ని ముందుకు తీసుకెళ్లే క్రమంలో ఆయనకు సలహా మండలిలో అవకాశం రావడం సానుకూల పరిణామం" అని అభిప్రాయపడ్డారు.సన్మానితుడు పల్లె నరసింహ మాట్లాడుతూ.."ఇది వ్యక్తిగత గౌరవంగా కాక, కళాకారుల సాధనకు గుర్తింపు లభించిన సూచనగా భావిస్తున్నాను. ప్రజల గొంతుకను సాహిత్యం, నాటకం, సంగీతం రూపంలో ముందుకు తీసుకెళ్లే బాధ్యత మరింత పెరిగినట్టే" అని తెలిపారు.

## ఎల్ఓసి చెక్కును అందజేసిన ఎమ్మెల్సీ ఎంసి కోటి రెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గంమిర్యాలగూడ పట్టణం.ఎమ్మెల్సీ క్యాంప్ ఆఫీస్ నందు.నాగార్జునసాగర్ నియోజకవర్గం.పెద్దవూర మండలం,పోతునూరు గ్రామ పంచాయతీ పరిధి(ఎనిమీద గూడెం)గ్రామానికి చెందిన.పందుల నాగయ్య కుమార్తె,వైష్ణవి అనారోగ్యంతో బాధపడుతూ సర్జరీ అవసరమై ఇటీవల నిమ్స్ హాస్పటల్లో చేరడం జరిగింది. స్థానిక నాయకులు ఎమ్మెల్సీ కోటి రెడ్డి దృష్టికి తీసుకురాగా వారికి చికిత్స కొరకు2,00,000 రూపాయల ఎల్ ఓ సి నీ మంజూరు చేయించారు.

## అంధత్వ నిర్మూలనకై ఉద్యమంలా సాగుతున్న

# ఉచిత కంటి శిబిరం




కల్వకుర్తి, జూలై 10 (మన సాక్షి గొంతుక"అందరికీ ఆరోగ్యం %-% అందరికీ చూపు" అనే నినాదంతో కల్వకుర్తి పట్టణంలోని సికేఆర్ ఫంక్షన్ హాల్ లో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరం ప్రజల్లో మానవీయతకు ప్రతీకగా నిలుస్తోంది. ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో, శంకర నేత్రాలయ ప్రత్యేక వైద్య బృందం సహకారంతో ఈ శిబిరం ఆరు రోజులుగా నిరంతర సేవలతో ప్రజల నయనధైర్యంగా నిలుస్తోంది.ఇప్పటికే 5000 మందికి పైగా శిబిరాన్ని సందర్శించగా, 2600 మందికి పైగా కంటి పరీక్షలు, 2000 మందికి పైగా ఉచిత అద్దాల పంపిణీ, 170 మందికి శుక్లాల సర్జరీల కోసం ఎంపిక కాగా, ఇందులో 79 మందికి విజయవంతంగా శస్త్రచికిత్సలు పూర్తయ్యాయి.సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ... కల్వకుర్తి నియోజకవర్గాన్ని అంధత్వరహితంగా మార్చడమే మా ముఖ్య లక్ష్యం. ప్రతి మండల కేంద్రంలో ఇలాంటి శిబిరాలు ఏర్పాటు చేస్తున్నాం. పేద ప్రజలకు చూపు తిరిగి రావడం మనకిచ్చే తృప్తికి ప్రత్యామ్నాయం లేదు. ఇది ప్రభుత్వాల పనిగా మారాల్సినది కానీ, మేము ముందుగానే మొదలుపెట్టాం," అని చెప్పారు.అలాగే రేపటితో పరీక్షల శిబిరం ముగియనుండగా, ఆదివారంతో శుక్లాల ఆపరేషన్లు పూర్తవుతాయని తెలిపారు.వైద్య బృందం %-% డాక్టర్లు ఏమంటున్నారు?శంకర నేత్రాలయ వైద్యులు డా. శివ ప్రసాద్, డా. హేమలత మాట్లాడుతూ ఇక్కడికి వచ్చిన రోగుల్లో చాలామందికి సర్జరీ



అవసరమైంది. పేద ప్రజలలో కంటి సంబంధిత అవగాహన చాలా తక్కువగా ఉంది. కానీ ఇలాంటి శిబిరాల ద్వారా వారిలో మార్పు వస్తోంది. ఎటువంటి ఛార్జీలు లేకుండా ఈ స్థాయిలో సదుపాయాలు కల్పించడాన్ని మేము మెచ్చుకుంటున్నాం," అన్నారు.నిర్వాహకుల పాత్ర కీలకం,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శ్రీరాములు, గణేష్, యాదయ్య, శేఖర్, నాగిళ్ల శివ, కళ్యాణ్ మొదలైన వారు ఈ శిబిరాన్ని విజయవంతంగా నడిపేందుకు రాత్రి పగలు తేడా లేకుండా పనిచేస్తున్నారు.వారు పేర్కొంటూ..మా సాహసానికి ప్రజల విశ్వాసమే ప్రోత్సాహం. ఒక్క చూపు మళ్లీ వచ్చిన రోగి చిరునవ్వు మాకు బహుమతి," అన్నారు.చూపు తిరిగి పొందిన పేషెంట్ల అనుభూతి వెంకటమ్మ (వయసు 58, మధనూర్) మాట్లాడుతూ.. నాలుగు సంవత్సరాలుగా కంటి చూపుతో చాలా కష్టపడ్డాను. నా మనవడిని సరిగ్గా చూడలేక బాధపడేదాన్ని. ఇప్పుడు సర్జరీ తర్వాత స్పష్టంగా చూసే స్థితికి వచ్చాను. ఇదంతా సుంకిరెడ్డి గారి దయ వల్లే," అన్నారు.రాజయ్య (65, యల్లారెడ్డిపేట) అనే వృద్ధుడు మాట్లాడుతూ మొబైల్ కూడా కనిపించదని అనుకునే స్థితి నుంచి మళ్లీ పత్రిక చదివే స్థితికి వచ్చాను. కంటి చూపుతో పాటు జీవితం కూడా తిరిగి వచ్చిందనిపిస్తోంది," అని ఆనందం వ్యక్తం చేశారు. ప్రజలకు చివరి సూచనరేపటితో కంటి పరీక్షలు ముగియనున్న నేపథ్యంలో, ఈ అవకాశాన్ని ఇంకా వినియోగించుకోని వారు తక్షణమే శిబిరానికి రావాలని నిర్వాహకులు కోరుతున్నారు. ఆదివారంతో శుక్లాల ఆపరేషన్లు పూర్తవుతాయని తెలిపారు.

# కలకోటి రాజేందర్ మరణం చాలా బాధాకరం..


## ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 10 హైదరాబాద్ కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన ప్రముఖ,న్యాయవాది అసైన్డ్ భూమి సమితి(ఏబిఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు కలకోటి మహేందర్ సోదరుడు కలకోటి రాజేందర్ ఇటీవల మరణించగా గురువారం ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ ఆధ్వర్యంలో నాయకులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.ఈ సందర్భంగా ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాట్లాడుతూ నిరుపేద దళిత సామాజిక వర్గానికి చెందిన కలకోటి రాజేందర్ మరణం ఆయన కుటుంబానికి తీరని లోటని తెలిపారు.మృతుడి కుటుంబానికి ప్రజాసంఘాల నాయకులు ఎల్లవేళలా అండగా ఉంటామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మాట్ల వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు నేరెళ్ల బస్వారెడ్డి,వివిధ ప్రజా సంఘాల నాయకులు మాట్ల ఐలయ్య,గడ్డం స్వామి,మాదాసి శ్రీనివాస్,మాదాసి సుదర్శన్,గిన్నారపు ప్రసంగి,గిన్నారపు మైబు,మాదాసి నవీన్,మాదాసి సుధాకర్,మోరే ఐలయ్య, మాదాసి నాగరాజు, జినుక ఎలిషా తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం ప్రాజెక్టు నుండి నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు

# కొనసాగుతున్న వరద ప్రవాహం



మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గం

నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ కు కొనసాగుతున్న వరద ప్రవాహం ఇన్ ఫ్లో :1,20,091క్యూసెక్కులు

ఔట్ ఫ్లో :4,702 క్యూసెక్కులు

ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం: 590.00 అడుగులు

ప్రస్తుత నీటి మట్టం : 539.30అడుగులు.

పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312,0450

ప్రస్తుత నీటి నిల్వ 186.8721 టీఎంసీలు.





### ఆర్థిక సహాయం అందించిన

## బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండన్న

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం నాగార్జునసాగర్ నియోజకవర్గం,త్రిపురారం మండలం,బాబుసాయిపేట గ్రామస్తులు అయినటువంటి రాయంచు చంద్రకళ మరియు చెరుకుపల్లి వెంకన్న లను పరామర్శించి వారికి ఆర్థిక సహాయం చేసిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండన్నవీరితో పాటు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ కుమార్ రెడ్డి, అనుముల మాజీ వైస్ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ చైర్మన్ బుర్రి రామిరెడ్డి,బాబుసాయిపేట మాజీ సర్పంచ్ కలగాని శ్రావణ్ కుమార్,సీనియర్ నాయకులు భరత్ రెడ్డి,బి.ఆర్.యస్ సీనియర్ నాయకులు కలకొండ వెంకన్న,గోపగాని నర్సయ్య, గోపగాని మట్టయ్య,ఉల్లెందుల ఎల్లయ్య,గోపగాని వెంకయ్య,మహేష్,చిన్న సాయిలు,గజ్జల నాగార్జున రెడ్డి, ఇస్రం లింగస్వామి,షేక్ అబ్దుల్ కరీం,గజ్జల శివారెడ్డి,మనోజ్, మనోహర్,కున్ రెడ్డి సంతోష్ రెడ్డి మరియు బాబుసాయిపేట గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



### అక్రమంగా మట్టి తవ్వకాలపై జిల్లా

## టాస్క్ఫోర్స్ పోలీసులు దాడులు,

# 05 ట్రాక్టర్లు,01జేసిబి లు స్వాధీనం.

ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధినిబంధనలకు విరుద్ధంగా అక్రమ మట్టి త్రవ్వకలు జరిగిన, రవాణా చేసిన కేసులు తప్పవు.టాస్క్ఫోర్స్ ఇన్స్పెక్టర్ నటేష్..ముస్తాబద్ మండలం చిప్పలపల్లి గ్రామ శివారులో నిబంధనలకు విరుద్ధంగా మట్టి త్రవ్వి తరలిస్తున్నరన్న సమాచారం మేరకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు టాస్క్ఫోర్స్ ఇన్స్పెక్టర్ నటేష్ ఆధ్వర్యంలో దాడులు చేయగా 05 ట్రాక్టర్లు, ఒక జేసిబి స్వాధీనం చేసుకొని తదుపరి చర్యలు నిమిత్తం ట్రాక్టర్లు, జేసిబి వాటి డ్రైవర్లను ముస్తాబద్ పోలీస్ స్టేషన్ లో అప్పజెప్పడం జరిగింది. ఈసందర్భంగా టాస్క్ఫోర్స్ ఇన్స్పెక్టర్ నటేష్ మాట్లాడుతూ...నిబంధనలకు విరుద్ధంగా అక్రమ మట్టి త్రవ్వకలు జరిగిన, రవాణా చేసిన కేసులు తప్పవని,జిల్లాలో ఎక్కడైనా మట్టిని తవ్వడం, నిల్వ చేయడం, రవాణా చేయాలంటే ముందస్తుగా సంబంధించిన శాఖ నుండి అనుమతి పొందాలని,లేకపోతే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.జిల్లా పరిధిలో ఎక్కడైనా అక్రమంగా మట్టిని తరలించినా,తవ్వకాలు చేసినా,నిల్వ చేసినా సమాచారం అందించాలని తెలిపారు.



### బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలోని

## రౌడీ షీటర్లకి ఏసీపీ కౌన్సెలింగ్.


మన సాక్షి గొంతుక జూలై 8మేడ్చల్ మల్కాజ్గిరి ప్రతినిధి బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు మంగళవారం బాలానగర్ ఏసీపీ పి. నరేష్ రెడ్డి, సీఐ నర్సింహ రాజు తోకలసి కౌన్సెలింగ్ ఇచ్చారు. రానున్న బోనాలు వేడుకల దృష్టిలో ఉంచుకొని బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలో ఉన్న 8 మంది రౌడీషీటర్లకు సస్పెక్ట్ షీటర్లకు బాలానగర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందని ఏసిపి నరేష్ రెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్ల కదలికలను ఎప్పటికప్పుడు గుర్తిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా వీరిపై పోలీసు నిఘా కూడా ఉందని పేర్కొన్నారు. వచ్చే బోనాలు పండుగ వేడుకలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై పీడీ యాక్ట్ పెట్టి జైలుకు తరలిస్తామని హెచ్చరించారు. గతంలో నేరాలకు పాల్పడిన వారు నేర ప్రవృత్తిని వీడి సమాజంలో మంచి నడవడికతో కొనసాగాలని, హుందాగా జీవించాలని సూచించారు. నేరస్తుల తొందరపాటులో నేరాలు చేసినా వారి కుటుంబ సభ్యులు సమాజంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. నేరాలకు దూరంగా ఉంటూ మంచి ప్రవర్తన కలిగి ఉండే వారిపై షీట్ ఎత్తివేసే అవకాశం ఉందని ఆఫర్ ఇచ్చారు, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మారండని రౌడీ షీటర్లకు ఏసీపీ హితవు పలికారు. ఎస్ఐలు సరళ, వినోద్ కుమార్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## గుర్తు తెలియని రైలు ఢీకొని మహిళ మృతి



మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, జూలై 10. రవీంద్రఖని రైల్వే స్టేషన్ లో గుర్తు తెలియని రైలు ఢీకొని రామకృష్ణాపూర్ పట్టణంలోని భగత్ సింగ్ నగర్ ఏరియాకు చెందిన మొహమ్మద్ మెహార్ నిషా బేగం మృతి చెందినట్లు రైల్వే జిఆర్పి కానిస్టేబుల్ కేంసారం సంపత్ తెలిపారు. మెహర్ నిషా బేగం (48) భాగ్యనగర్ రైలు రవీంద్రఖని లో దిగి దాటుతుండగా గుర్తు తెలియని రైలు ఢీకొని తీవ్ర గాయాలయ్యి ప్రమాదవశాత్తు మరణించి ఉండవచ్చునని, మంచిర్యాల జిఆర్పిఎస్ఐ మహేందర్ ఆదేశాల మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## ఘనంగా గురుపూర్ణిమ వేడుకలు...



మన సాక్షి గొంతుక /తోరూర్ జులై 10.తొర్రూరు డివిజన్ కేంద్రంలో ఓంకారేశ్వరి నిలయ ప్రాంగణంలో శ్రీ సాయి సంతోషి మందిరంలో గురువారం రోజున గురుపూర్ణిమ పురస్కరించుకొని ఘనంగా వేడుకలు నిర్వహించారు. సాయినాధునికి ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవ అభిషేకాలు భక్తులచే ప్రత్యేక గోత్ర నామార్చనలు ఆలయ అర్చకులు రేణి గుంట్ల శివప్రసాద్ ఆధ్వర్యంలో ప్రత్యేక అలంకరణలు చేసి నిర్వహించారు. మధ్యాహ్నం శ్రీ సాయి భక్తి మండలి ఆధ్వర్యంలో మహా అన్నదానం చేశారు. బాబాకు సాయంత్రం 6 గంటలకు 10 గంటలకు ప్రత్యేక హారతులు ఇచ్చారు. రాత్రి భజనలు పల్లకి సేవ ,హారతి సేవలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు తమ్మెర లక్ష్మీ నరసింహ రావు, ఇమ్మడి రాంబాబు, రాజు మణికుమార్, శ్రీనివాస్, చీదర శ్రీనివాస్ కళావతి, చంద్రమౌళి, అనిల్ సురేశ్,శేఖర్, లైన్స్ క్లబ్ ఆఫ్ సేవ తరుణి బాధ్యులు శ్రీదేవి రెడ్డి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## బీసీల ఐక్యతే రాజకీయ శక్తికీ మార్గం చీలికే ప్రధాన అడ్డంకి!

మన సాక్షి గొంతుక, షాద్ నగర్ ప్రతినిధి

రాష్ట్ర రాజకీయాల్లో బీసీలు అత్యంత కీలక ఓటు బ్యాంక్. జనాభాలో సగానికి పైగా ఉన్నప్పటికీ, బీసీలకు రాజ్యాధికారంలో పరిపుష్టమైన స్థానం దక్కడం లేదు. ఇది వారి సామర్థ్యం లోపమే కాదు %-% ఐక్యత లోపమే ప్రధాన కారణమని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

పూటకో బీసీ సంఘం %-% ఓటు శక్తికి చీలిక

వివిధ బీసీ సంఘాలు అధిక సంఖ్యలో ఏర్పడుతున్నప్పటికీ, వాటిలో పరస్పర పోటీ, విమర్శల వాతావరణం అధికమవుతోంది. సంఘాల మధ్య ఏకాభిప్రాయాన్ని దెబ్బతీసేలా, రాజకీయ పార్టీల ప్రభావంతో ఏర్పడుతున్న సంఘాలు, బీసీ ఐక్యతను హరించేస్తున్నాయని ఆరోపణలు ఉన్నాయి. సంఘాల నాయకులు రాజకీయ లాభాలకోసం తమ వేదికలను ఉపయోగించుకోవడమే కాదు, సామూహిక ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారు.

ఓటు చీలికను అవకాశంగా మలుస్తున్న రాజకీయ పార్టీలు

బీసీ ఓటు బ్యాంక్లో చీలికలను రాజకీయ పార్టీలు వ్యూహాత్మకంగా ఉపయోగించుకుంటున్నాయి. ఇది బీసీ వర్గానికి నాయకత్వం రావడాన్ని అడ్డుకుంటోంది. ఒకే అభ్యర్థిపై కేంద్రీకృతంగా ఓటు వేయకపోవడం వల్ల బీసీలు తమ హక్కులను తాము కోల్పోతున్నారు. ఇది ఇతర వర్గాల అభ్యర్థుల విజయానికి మార్గాన్ని సుగమం చేస్తోంది.

బీసీ సంఘాల అసలైన లక్ష్యం ఏమిటి?

బీసీలకు విద్య, ఉద్యోగాలు, రాజకీయ హక్కులు, ఆర్థిక సాధికారత కోసం పోరాడటం అసలైన బీసీ సంఘాల లక్ష్యం కావాలి. సామర్థ్యవంతమైన నాయకులకు మద్దతు ఇవ్వడం, గణాంకాల ఆధారంగా హక్కుల కోసం ఉద్యమించటం ప్రధానంగా ఉండాలి. కానీ ప్రస్తుతం చాలా సంఘాలు టికెట్లు, పదవులు, గుర్తింపుల కోసమే పరిమితమవుతున్నాయి.

పార్టీలను పక్కనపెట్టి బీసీ గెలుపే లక్ష్యంగా

ఇటీవల కొన్ని బీసీ సంఘాలు, చైతన్యవేత్తలు కీలక నిర్ణయం తీసుకున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ అభ్యర్థుల గెలుపునే ముఖ్య లక్ష్యంగా పెట్టుకోవాలని, పార్టీల ఒత్తిళ్లకు లొంగకుండా సామాజిక న్యాయ పరిరక్షణ కోసం నిలబడాలని పిలుపునిచ్చారు. ఇది బీసీ వర్గం చైతన్యానికి కొత్త దిశను సూచిస్తోంది.

ఐక్యత లేకుంటే ఎజెండా శూన్యమే

ఒక్కో సంఘం ఒక్కో స్వరం పలికినా, సమన్వయం లేకపోవడం వల్ల బీసీలకు సమిష్టిగా రాజకీయ బలం ఏర్పడడం లేదు. ఈ సంఘాలు ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఐక్యత, దృఢ సంకల్పంతో ముందుకు సాగాలి. నాయకత్వ సామర్థ్యం ఉన్నవారిని ముందుకు నెట్టాలి %-% పార్టీని కాదు, ప్రయోజనాన్ని బట్టి ఓటు వేయాలి. అప్పుడే బీసీలకు రాజ్యాధికారంలో గౌరవస్థానం దక్కుతుంది. లేకపోతే జనాభా ఉన్నా, అధికారానికి దూరంగా మిగిలిపోవాల్సిన పరిస్థితి వస్తుంది.

విశ్లేషణాత్మక జర్నలిస్ట్: దిర్శిణం శంకర్, షాద్ నగర్ (%ాష్ట్ర: 9666688368)



## సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యాలయం పునఃప్రారంభం

మన సాక్షి గొంతుక/శంషాబాద్శంషాబాద్ మండల పరిధిలోని మగ్దుంభంలో గురువారం సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యాలయం పునఃప్రారంభ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా సిపిఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ శ్రీ నెల్లికంటి సత్యం ముఖ్య అతిథిగా హాజరై కార్యాలయాన్ని సందర్శించారు.కార్యక్రమంలో శంషాబాద్ మండల సిపిఐ కార్యదర్శి నర్రగిరి శ్రీనివాస్ ఎమ్మెల్సీ సత్యాన్ని మర్యాదపూర్వకంగా కలుసుకొని, మండలంలో పార్టీ కార్యకలాపాలు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయ పరిస్థితులపై చర్చించారు.ఈ సందర్భంగా నెల్లికంటి సత్యం మాట్లాడుతూ, "సిపిఐ పార్టీ ప్రజల సమస్యలపై నిరంతరం పోరాట పంథాలో ముందుకు సాగుతుంది. రాష్ట్రంలో ఆర్థిక, సామాజిక అసమానతలు, రైతుల సమస్యలు, కూలీ వర్గాల హక్కులు వంటి అంశాలపై పార్టీ ధృడంగా పోరాడుతుంది" అని తెలిపారు. అలాగే, కార్యకర్తల ఏకతా, పట్టుదల, సిద్ధతపై ఆయన ప్రశంసలు కురిపించారు.కార్యక్రమంలో పార్టీ బలోపేతానికి సంబంధించిన భవిష్యత్ కార్యాచరణపై కూడా చర్చ జరగ్గా, మండల స్థాయిలో సమావేశాలు, గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన ర్యాలీలు, యువతను పార్టీ వైపు ఆకర్షించే ప్రయత్నాలపై దృష్టి పెట్టాలనే నిర్ణయం తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీకి చెందిన మండల, జిల్లా స్థాయి నాయకులు, కార్యకర్తలు, యువజన నేతలు పాల్గొన్నారు. కార్యక్రమం పాజిటివ్ ఉత్సాహంతో ముగిసింది.



### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో పేదల కలలో

# ఆనందం కలుగుతుంది


### కాంగ్రెస్ పార్టీ నాయకులు నడ్డి విజయకుమార్



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో పేదల కళ్ళల్లో ఆనందం కలుగుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు నడ్డి విజయకుమార్ అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చినందుకు నిరుపేద కుటుంబాలు సంతోషం వ్యక్తం చేస్తున్నాయి.

# గ్రామ స్వరాజ్య స్థాపనే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## -మంచాల మండలంలో 108 కోట్ల 50 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల: గ్రామ స్వరాజ్యం స్థాపన కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. గురువారం మంచాల మండల పరిధిలోని లింగంపల్లి తాళ్లపల్లిగూడ తిప్పాయిగూడ చిత్తాపూర్ రంగాపూర్ చీదేడు గ్రామాల్లో పర్యటించినఆయన రూ.108 కోట్ల50 లక్షల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం పదేళ్ల కాలంలో మంచాల మండలంను అభివృద్ధి కి ఆమడ దూరంలో ఉంచారని, ఏ ఒక్క గ్రామంలో అభివృద్ధి జరుగలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజుల్లోనే అత్యధిక నిధులు తీసుకొచ్చి గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని, రాబోయే రోజుల్లో అన్ని గ్రామాలను అభివృద్ధిలో ముందు వరుసలో ఉంచి గ్రామ స్వరాజ్యం స్థాపించడమే లక్ష్యంగా ముందుకెళ్తామని అన్నారు . ప్రభుత్వ సంక్షేమ పథకాలు రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి





గురునాథ్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, భూపతిగల్ల మహిపాల్, పాండురంగారెడ్డి, గుండమోని జయమ్మ ,మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వింజమూరి రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బైరిక రమాకాంత్ రెడ్డి, చీమల జంగయ్య యాదవ్ వింజమూరి ప్రేమాకర్ రెడ్డి ,వెంకటేశ్వర్ రెడ్డి, గోరె వీరేష్ గౌడ్ ,పెర్క మూర్తి జిలమోని సత్తయ్య, నూతనగంటి సధానందం, జెనిగ వెంకటేష్, అనంగల్ల యాదయ్య, సుంకరి పాండరీనాథ్ ,ఎర్పుల యాదయ్య, కిషన్ నాయక్ ,కారింగు జంగయ్య గౌడ్, ముచ్చర్ల వెంకటేష్, గుడిమల్ల చంద్రయ్య, మాసయ్య గౌడ్ ,మార సురేష్ బూరుగు ఐలేష్ యాదవ్, అశ్వల బాలరాజు, తిరుమలేష్, కోటి నాయక్ ,జిలమోని పాండు బాల్ రెడ్డి మాధవరెడ్డి రామకృష్ణ యశమోని శేఖర్ ,కందకట్ల జైపాల్ రెడ్డి, గణేష్ యాదవ్, కొముురయ్య, చంద్రయ్య అనిరెడ్డి జంగారెడ్డి ,భరత్ రెడ్డి, పాలకూర శేఖర్, కాట్రోత్ రాజు ,చేతాళ్ళ సతీష్, గాలయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రావుల రాఘవ, ఎంఆర్ఆర్ యువసేన మండల అధ్యక్షులు మంతని శివ యాదవ్, కసరమోని రాజేష్ యాదవ్, అనిల్, రాజు ,ఎన్నిదుల సురేష్ ,ఎర్పుల రాజు, ఎంపీడీఓ బాలశంకర్, ఎమ్మార్వో ప్రసాదరావు ,పంచాయతీ రాజ్ డీఈ ఇంద్రసేనారెడ్డి, ఏఈ మల్లారెడ్డి తదితర అధికారులు నాయకులు పాల్గొన్నారు.

# యాచారం మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో నూతన ఆటో స్టాండ్ జెండా ఆవిష్కరణ



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:యాచారం మండలకేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో ఆటో స్టాండ్ లో నూతన జేండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి పెండ్యాల బ్రహ్మయ్య మాట్లాడుతూ..ఆటో డ్రైవర్ కార్మికుల కోసం ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, నిరుపేదల కులైసెన్స్ లు , ఇప్పించాలని కోరారు.2019 నూతన ట్రాన్స్పోర్ట్ జి వోలె అమలు చేయడం వల్ల సామాన్య ఆటో కార్మికులను కడుపుకోడుతుందని విమర్శించారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు ఆటో లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఫైనాన్స్, వేదింపులు ఆపాలని, ట్రాఫిక్ పోలీసుల చానల్లునుండి కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్ యూనియన్ అధ్యక్షుడు అక్బర్, కార్యదర్శి యాదగిరి.కోప్పుల శంకర్, జంగయ్య, అశోక్, వెంకటేష్, శ్రీరాములు, శ్రీశైలం, మల్లేష్, యాదయ్య, రవి , తదితరులు పాల్గొన్నారు

# ఉత్కృష్ట సేవా పథకానికి ఎంపికైన డిసిపి నీ సన్మానించిన టి.జే.యు




మన సాక్షి గొంతుక ప్రతినిదిజనగామ.జులై 10జనగామ వేస్ట్ జోన్ డిసిపి 2025 సంవత్సరానికి గాను ఉత్కృష్ట సేవా పథకానికి ఎంపికైన సందర్భంగా రాజమహేంద్ర నాయక్ కలిసి తెలంగాణ జర్నలిస్టు యూనియన్ సన్మానించడం జరిగినది. కోశాధికారి చేల్లోజు నవీన్ చారి అయోధ్యలో ప్రత్యేక పూజలు చేయించి తెచ్చిన ప్రసాదాన్ని అందించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా అధ్యక్షుడు భూస రమేష్ యాదవ్ మాట్లాడుతూ ఈ అవార్డు మన డిసిపి కి రావడం ఎంతో గర్వకారణం అన్నారు జనగామ పోలీసులు ఎప్పటికప్పుడు శాంతిభద్రతలు కాపాడుతూ ప్రతి విషయాన్ని తెలుపుతూ జర్నలిస్టులకు వారధిగా నిలుస్తూ జనగామ లా అండ్ ఆర్డర్ ను కాపాడుతున్నారు అన్నారు. అవార్డు గ్రహీత డిసిపి రాజమహేంద్ర నాయక్ మాట్లాడుతూ నాకు ఈ అవార్డు రావడం సంతోషంగా ఉంది జనగామ ప్రజలకు నేను సేవలందించడం ఎంతో గర్వకారణం ఉంది అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం రమేష్ యాదవ్ ప్రధాన కార్యదర్శి మంచి కట్ల రాజేష్ తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ముఖ్య సభ్యులు పాల్గొన్నారు.



## సాయిరామ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వాడి నర్సింగ రావు

మన సాక్షి గొంతుక కోరుట్ల ప్రతినిధి జులై 10 :కోరుట్ల పట్టణంలో గల శ్రీ సాయిరామ దేవాలయంలో గురు (వ్యాస) పౌర్ణమి సందర్భంగా సాయినాథుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు.ఈసందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.అనంతరం భక్తుల సౌకర్యం కొరకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కొబ్బరి కాయ కొట్టి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు ఆలయ కార్యనిర్వహణాధికారి కే.కాంతరెడ్డి కాంగ్రెస్ పార్టీ వివిధ హొదాల నాయకులు కార్యకర్తలు ఆలయ ధర్మకర్తలు అర్చకులు తదితరులు పాల్గొన్నారు.



# ఇబ్రహీంపట్నం ఎంఈఓ ఆఫీస్ కు తాళం

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నంలో మధ్యాహ్న భోజన కార్మికుల 9,10 తరగతుల గుడ్ల పెండింగ్ బిల్లులు 10 నెలల నుండి ఇవ్వని ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని మధ్యాహ్న భోజన రాష్ట్ర అధ్యక్షులు యెలామోని స్వప్న మాట్లాడుతూ, ఇబ్రహీంపట్నం మధ్యాహ్న భోజనం కార్మికులకు 9,10 క్లాస్ ల గుడ్ల బిల్లులు 10 నెలల పెండింగ్ లో ఉన్నటువంటి బిల్లులు ఇవ్వాలని సంవత్సరం నుండి కార్మికులు ఎంఈఓ ఆఫీసు, ఎస్ టి ఓ ఆఫీస్, కలెక్టర్ ఆఫీసు, తిరిగి తిరిగి యాష్టకుని ఇబ్రహీంపట్నం ఎంఈఓ ఆఫీసుకు తాళం వేశారు. 10 స్కూల్ లో మధ్యన భోజన కార్మికులు మా బిల్లులు వచ్చేంతవరకు మేము తాళం తీయమని తాళం వేసి నిరసన వ్యక్తం చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు .ఈ కార్యక్రమంలో సిఐటియు మున్సిపల్ కన్వీనర్ సిహెచ్ ఎల్లేశ, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులు తరంగ్, బిఆర్ఎస్ విద్యార్థి విభాగ అధ్యక్షులు అధ్యక్షులు నిట్టు జగదీష్, మధ్యాహ్న భోజన కార్మికులు, భీమమ్మ, మంజుల,కల్పన,మార్తా జయమ్మ,సుక్కమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో గురువులకు విశేషమైన స్థానం ఉంది : ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి ప్రతినిధి, జులై 10 మన సాక్షి గొంతుక : చందానగర్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీ ఫేస్ 2 లో ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో గురు పౌర్ణమి సందర్భంగా జరిగిన వేడుకలలో సీనియర్ నాయకుడు రఘునాథ్ రెడ్డితో కలసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానమార్గంలో ముందుకు నడిపించే జ్ఞానదాతలైన గురువులకు నమస్సులతో గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని అన్నారు. సనాతన భారతీయ సంప్రదాయంలో గురువుకు విశేషమైన స్థానం ఉంది. ఏ తరహా విద్యను నేర్పే గురువైనా పూజనీయుడే! తల్లి దండ్రుల తరవాత అంతటి సమున్నతమైన స్థితి గురువులది. ఆచరించి చూపి విద్యార్థులకు ఆలంబనగా నిలిచేది ఆచార్యుడు. శ్రద్ధాసక్తులతో, భక్తి విశ్వాసాలతో గురువు నుంచి జ్ఞానాన్ని అందుకునే విద్యార్థికి భవిష్యత్తు బంగారు మయమవుతుంది అని మనుస్మృతి ప్రస్తావించిందన్నారు.